ఘనంగా రామచంద్రస్వామి ఆలయ సంప్రోక్షణ

● పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్‌లోని హరిహర క్షేత్రంలో కోదండ రామచంద్రస్వామి ఆలయ సంప్రోక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. వేడుకలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వాదం అందించారు. ఆయన వెంట ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జనసేన నాయకుడు ప్రేమకుమార్

పండ్ల మొక్కల పంపిణీ అభినందనీయం

● జనసేన పార్టీ నాయకుడు ప్రేమ్‌కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి సూచికగా పండ్ల మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. కేపీహెచ్‌బీలో రమ్యాగ్రౌండ్‌లో అడ్వకేట్ గుడివాక వాసుదేవుడు శనివారం పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పర్యావరణ హితానికి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదానం చేసిన యువతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ భవానిప్రసాద్, మిరియాల రాఘవరావు, తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, శ్రీరాంమూర్తి, ఆనందరావు, దాసరి రంగారావు, భరత్, హెచ్ఎస్ మూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

నాలా పనుల పరిశీలన

అల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో జరుగుతున్న నాలా నిర్మాణపనులను కార్పొరేటర్ సబీహా బేగం శనివారం పరిశీలించారు. వర్షాకాలంలో వరద నీటి కారణంగా రామారావునగర్ వాసులు, లోతట్టు ప్రాంతాల వారు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య, రాంరెడ్డి, నర్సింహ, ఆవుల సంజీవ్, వెంకటరమణ, సాంబశివ, రఘుపతి, కరుణాకర్, ముక్తర్, యదగిరి, కృష్ణ, ఆంజనేయులు, భారతి, ఎల్లమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.


యోగా వేడుకలు జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాధవరం కాంతారావు

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం: కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా సాధన దోహదపడుతుందని స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపకుడు మాధవరం కాంతారావు అన్నారు. ఈ నెల 21న కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ యోగా డే వేడుకల ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. యోగాకు వచ్చే వారితో పాటు ఆరోగ్య నిపుణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అభియాన్ సభ్యులకు సూచించారు. అంతకు ముందు నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివుడు, శ్రీకర్‌రావు, పద్మయ్య, పవన్, వినోద్ గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం.. కేసు నమోదు

కూకట్‌పల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యమైన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐడీపీఎల్‌కు చెందిన చిలుక పల్లవి 16 చాంద్రయాణగుట్ట మైనారిటీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తల్లిదండ్రులు తమ పనుల కోసం బయటకు వెళ్లారు. తిరిగి వచ్చే సరికి కూతుర కనబడలేదు. ఇంట్లో ఉన్న పల్లవి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు బాలానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

టార్గెట్‌కు ఐదు రెట్లు అదనం

● రాజీవ్ యువ వికాసం జాబితా రెడీ!
● బ్యాంకులకు లబ్ధిదారుల దరఖాస్తులు అందజేత
● ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావాహులు
● ప్రభుత్వ ఆమోదమే తరువాయి : అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో రాజీవ్ యువ వికాసం అర్హుల తుది జాబితా రెడీ అయింది. యువ వికాసం పథకం ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని లబ్ధిదారులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు చెందిన యువతకు రుణాలు అందించి స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కూకట్‌పల్లి సర్కిల్‌లో 3,018 మందికి, మూసాపేట్ సర్కిల్‌లో 1,513 మందికి ఆర్థిక సాయం అందించాలన్నది బల్దియా అధికారులు నిర్ణయించారు. కానీ ఇచ్చిన టార్గెట్‌కు ఐదు రెట్లు అధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రూ.2-4లక్షల స్లాబ్‌కు అత్యధికంగా తొమ్మిది రెట్లు దరఖాస్తులు అధికంగా వచ్చాయని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తుదారులు పూర్తిస్థాయిలో సంబంధిత వార్డుల్లో ఫిజికల్‌గా దరఖాస్తులు ఇవ్వలేదు. అన్నీ సక్రమంగా ఉన్న జాబితాను వార్డుల వారీగా సేకరించి సంబంధిత బ్యాంకులకు అందజేశారు. ప్రభుత్వం ఆమోదం తెలపగానే లబ్ధిదారుల ఖాతాల్లో రాజీవ్ యువవికాసం డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు.

అర్హులైన వారందరికీ పథకం వర్తింపు

రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికపై మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల ప్రాజెక్టు అధికారులు ఇంద్రసేన, రాజశేఖర్‌ను ఆంధ్రజ్యోతి సంప్రదించగా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువవికాసం పథకం అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. "ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరి జాబితాను క్షేత్రస్థాయిలో ఉన్న ఆర్‌పీలు, సీవోల ద్వారా తెప్పించాం. ఒకటికి రెండు సార్లు ఫోన్లు చేసి 15 రోజుల పాటు గడువు ఇచ్చి ఫిజికల్ పత్రాలు సమర్పించమని కోరాం. దశల వారీగా దరఖాస్తుదారులు ఇచ్చిన బ్యాంకులకు పంపించాం. అక్కడ లోన్లు, సిబిల్ స్కోర్ వంటి వాటిని పరిగణలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎవరెవరికి రుణాలు ఇవ్వొచ్చో కొంత మేర జాబితా ఇచ్చారు. ఇంకా పెండింగ్ దరఖాస్తులను కూడా బ్యాంకర్లు పరిశీలించి ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయ"ని అధికారులు తెలిపారు.

జాబితాపై ఉత్కంఠ...

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. స్వయం ఉపాధి పొందేందుకు లబ్ధిదారులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో 6,862 దరఖాస్తులు, మూసాపేట సర్కిల్‌లో 4,260 దరఖాస్తులు వచ్చాయి.


మూసాపేట సర్కిల్ కేపీహెచ్‌బీలో రాజీవ్ యువవికాసం దరఖాస్తులు స్వీకరిస్తున్న పీవో ఇంద్రసేన (ఫైల్)

అందులో కూకట్‌పల్లిలో 1,277 మందిని, మూసాపేటలో 564 మంది అర్హులను ఎంపిక చేసినట్లు బ్యాంకు అధికారులు సర్కిల్ అధికారులకు తెలియజేశారు. ఇందులో రూ.2-4లక్షల మధ్య ఉన్న నాలుగో స్లాబ్‌కు ఒక్కో దరఖాస్తుకు తొమ్మిది మంది పోటీ పడటం గమనార్హం. బ్యాంకు వడపోత అనంతరం ఎంత మంది బరిలో ఉంటారన్నది తెలియాల్సి ఉంది. రూ.50వేల లోపు దరఖాస్తులు పెట్టుకున్న వారి జాబితాను ఇప్పటికే కలెక్టరేట్‌కు పంపించారు. టార్గెట్ కంటే తక్కువ దరఖాస్తులు రావడంతో మొదటి స్లాబ్‌లో ఉన్న వారందరికీ రుణాలు మంజూరయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై కొందరు అధికారులకు నేరుగా ఫోన్ చేసి జాబితాలో తమ పేరు ఉందా అంటూ అడుగుతున్నారు. మరికొంత మంది నేరుగా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి అధికారులను కలిసి ఆరా తీస్తున్నారు. వారికి ఎలా చెప్పాలో అర్థం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. టార్గెట్ కంటే అర్హుల జాబితా తక్కువగా ఉండడంతో ఎవరిని రాజీవ్ యువవికాసం వరిస్తుందనేది ఉత్కంఠగా మారింది.



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు


లోక్ అదాలత్‌కు హాజరైన జడ్జిలు, న్యాయవాదులు

లోక్ అదాలత్‌లో 6,023 కేసులు పరిష్కారం

● జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌అదాలత్‌లో 6,023 కేసులు పరిష్కారమైనట్టు జిల్లా మూడో అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కూకట్‌పల్లి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీయే రాజామార్గమని, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని చెప్పారు. మేడ్చల్‌లో 2,302, రంగారెడ్డిలో 3,721 మొత్తం 6023 కేసులకు పరిష్కారం చూపామని చెప్పారు. కక్షిదారులకు తక్షణమే పరిష్కారం కోసం చొరవ చూపిన అడ్వకేట్స్, పోలీసులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తులు జయరాంరెడ్డి, సంధ్యారాణి, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ప్రతీక్ సిహాగ్, పృథ్వీరాజ్, శాలిని, గిరిజ, ప్రియాంక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 16, బీన్స్ 55, క్యారెట్ 37, గోబిపువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 50, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 33, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 18, దోసకాయ 17, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపోరక 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 28, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 24-30, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



రమేశ్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్

కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బండి రమేశ్‌ను శనివారం రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ శనివారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్పీ జితేందర్, కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, కార్యవర్గ సభ్యులు శాలిని, బొట్టు శ్రీను, అంబిక తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి కేంద్రం కృషి

● కార్పొరేటర్ మహేందర్


మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను అందజేస్తున్న కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్రం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ సూచించారు. మూసాపేటలోని పంచశీల పాఠశాల వద్ద గల కుట్టుమిషన్ సెంటర్‌లో ట్రైనింగ్ తీసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను కార్పొరేటర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని మోదీ సూచించినట్లుగా యువత ఏదో ఒక రంగంలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. యూత్‌ఫర్ సేవా హైదరాబాద్ వారు కొన్ని నెలలుగా ఒంటరి మహిళలు, గృహిణులకు ఉచితంగానే కుట్టుమిషన్ నేర్పిస్తున్నారని, నేటికి 300 మందికి ట్రైనింగ్ అందించారని గుర్తు చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు స్వయం కృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిగౌడ్, మైనారిటీ మోర్చా అబ్బాస్, ఓబీసీ మోర్చా శ్రీనివాస్‌గౌడ్, యూత్‌ఫర్ సేవా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రఘునాథ్‌రెడ్డి తదితరులు

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘునాథ్‌రెడ్డి ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. చందానగర్ శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు త్వరలో చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ రోడ్డును విస్తరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

జీడిమెట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని బ్యాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్టులో ఏఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, శ్రీనివాస్, చారి, రమణ పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ ఆర్డర్.. సబ్బులు డెలివరీ

● షాకైన కస్టమర్ ● సోషల్ మీడియాలో వీడియో వైరల్

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అమెజాన్‌లో ఓ వస్తువు ఆర్డర్ పెట్టిన వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. ల్యాప్‌టాప్ ఆర్డర్ చేస్తే.. లైఫ్‌బాయ్ సబ్బులు ఇంటికొచ్చాయి. ఈ ఘటన శనివారం కూకట్‌పల్లిలో చోటు చేసుకుంది. కంగుతిన్న కస్టమర్స్ ఆ పార్శిల్ ఓపెన్ చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లికి చెందిన ఓ విద్యార్థి అమెజాన్‌లో లినోవా ల్యాప్‌టాప్ ఆర్డర్ చేశారు. డెలివరీ అయిన పార్శిల్ తెరిచి చూడగా.. అందులో లైఫ్‌బాయి సబ్బులు ఉన్నాయి. దాంతో పార్శిల్ వివరాలతో పాటు.. బాక్స్‌లో వచ్చిన సబ్బులను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దాంతో ఆ పోస్టు వైరల్‌గా మారింది.


పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ 32వ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ నెల 20 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్ట్

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న యువకుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన లోకేశ్ బోరబండలో నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఎక్కువగా డబ్బు సంపాదించేంచాలనే అత్యాశతో గంజాయి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. అందుకు మహారాష్ట్రలోని పర్వాని ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. శుక్రవారం రాత్రి హైదర్‌నగర్ రెయిన్ బో ఆస్పత్రి సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. నమ్మదగిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీ ఎస్ఐ రూప, తన సిబ్బందితో కలిసి గంజాయి విక్రయిస్తున్న లోకేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు లోకేశ్‌ను రిమాండ్‌కు తరలించారు.

ఏడేళ్లయినా పనులు పూర్తి చేయరా?

● రోడ్డు నిర్మాణంలో జాప్యంపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా


ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్ బంధంకొమ్ము కనెక్టివ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు శ్రీదేవి థియేటర్ రోడ్డుకు 7 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారని, అయితే నేటికీ పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు నరక యాతన పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. రెండు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి 7సంవత్సరాల కాలం పట్టిందంటే పాలకుల తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకూ పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. త్వరలో ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావులతో కలిసి రోడ్డును పరిశీలించాలని కోరనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రవీంద్రరావు, రాఘవేంద్రరావు, నాగుల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రాధాకృష్ణ, వంశీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బోనాల నిధులకు దరఖాస్తు చేసుకోండి

మియాపూర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేకత ఉందని, వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బోనాల వేడుకల కోసం ప్రభుత్వం అందించే నిధుల కోసం ఆలయాల కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 28వ తేదీ వరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న రఘునాథ్‌రెడ్డి తదితరులు

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

హైదర్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘునాథ్‌రెడ్డి ఎమ్మెల్యే గాంధీని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. చందానగర్ శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు త్వరలో చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ రోడ్డును విస్తరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.

సెల్లార్ తవ్వకంతో కూలిన షెడ్డును పరిశీలించిన కార్పొరేటర్

గచ్చిబౌలి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండలో సెల్లార్ తవ్వకం కారణంగా కూలిపోయిన రేకుల షెడ్డును కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. కాగా, గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మసీదుబండలో శ్రీనివాస్‌కు చెందిన రేకుల షెడ్డు కూలిపోయింది.


విశేష పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణస్వామి

కొనసాగుతున్న మురళీకృష్ణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని రుక్మిణీ సత్యభామ సహిత మురళీకృష్ణ స్వామి ఆలయ దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిత్యపూజలతో పాటు విశేష హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల ఆరాధనప్రాభోధకి సేవాకాలం, శాంతిపాఠం, వేదవిన్నపం, ద్వారతోరణ పూజ, నిత్యహోమం, స్వామివారి మూలమంత్ర హోమం, నిత్యపూర్ణాహుతి తదితర విశేషపూజలు జరిగాయి. స్వామివారి మూల విగ్రహానికి విశేష పంచామృతాభిషేకం చేశారు. యాగశాలలో నిత్యహోమంతో పాటు మహాలక్ష్మి హోమం, సుదర్శన హోమం మంగళశాసనం నిర్వహించారు.. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, చతుస్థాన అర్చన, నిత్యహోమం, నిత్యపూర్ణాహుతి చేశారు. స్వామివారి ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణస్వామి దివ్య కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. గరుడవాహనంపై స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి దేవాలయ ఆవరణలో ఊరేగించారు. ఆదివారం జరిగే వేణుగోపాలస్వామి హోమం, పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో శనివారం సంకటహరచతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో భాగంగా పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం తదితర కార్యక్రమాల అనంతరం లక్ష్మీగణపతి స్వామికి సిద్ధి,బుద్ధి సమేతంగా కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామి వారిని రథంపై ఊరేగించారు. కార్యక్రమంలో అలయ ఫౌండర్ ఛైర్మన్ యు.వి.రమణమూర్తి, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకుడు మురళీధర్‌శర్మ పాల్గొన్నారు.


పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీగణపతి స్వామి

రక్తదానం ప్రాణదానంతో సమానం

గచ్చిబౌలి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని శేరిలింగంపల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. శనివారం ఆదర్శనగర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. రక్తదాతలను సన్మానించి వారికి గుర్తింపు ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు వయసున్న వారు రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల అధిక బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి పెరగడం వంటి ఫలితాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు రక్తదాతలను ఘనంగా సన్మానించారు.

14వ అంతస్తు పైనుంచి పడి వ్యక్తి మృతి

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి 14వ అంతస్తు నుంచి జారిపడి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగండ్ల అపర్ణ జిరిత్‌లో నివసించే మరనాని జోగారావు(67) 14వ అంతస్తులో బాల్కనీలో దుమ్ము దులుపుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లక్ష్మీనరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

అధ్వాన స్థితిలో గ్రంథాలయాలు

- మూతపడిన తారానగర్ లైబ్రరీ
- దినపత్రికలకే పరిమితమైన లింగంపల్లి గ్రంథాలయం
- సిబ్బంది కొరతే కారణం
- పట్టించుకోని అధికారులు

గచ్చిబౌలి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత నెలకొంది. దీంతో తారానగర్‌లోని గ్రంథాలయం మూడున్నరేళ్లుగా మూతపడింది. లింగంపల్లి శాఖ గ్రంథాలయంలో పనిచేసిన లైబ్రేరియన్ దుర్గాప్రసాద్‌రావు రెండేళ్ల క్రితం పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి అటెండర్ ఆధ్వర్యంలో నడుపుతున్నా కేవలం దినపత్రికలకే పరిమితమైంది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా పేరుంది. రూ.350 కోట్లకు పైగా పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఇక్కడి ప్రజలు చెల్లిస్తున్నారు. గ్రంథాలయాల సెస్సును సైతం వసూలు చేస్తున్నారు. సుమారు రూ.35 కోట్ల వరకు గ్రంథాలయ శాఖకు సెస్సు రూపంలో ఇక్కడి ప్రజలు చెల్లిస్తున్నారు. అయినా గ్రంథాలయాలు ఈ దుస్థితికి చేరడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లైబ్రరీలు అందుబాటులో లేకపోవడంపై సీనియర్ సిటిజన్స్, యువత, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే లైబ్రరీల్లో సౌకర్యాలు కల్పించి సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



లింగంపల్లిలో అటెండర్‌తో నడుపుతున్న గ్రంథాలయం



తారానగర్‌లో మూతపడిన గ్రంథాలయం

లైబ్రరీల్లో సౌకర్యాలు కల్పించాలి

గ్రంథాలయాలు మూతపడటం వల్ల విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, నిరుద్యోగ యువత నష్టపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సిబ్బందిని నియమించాలి. లైబ్రరీల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. - తాడిబోయిన రామస్వామి, మాజీ కౌన్సిలర్, లింగంపల్లి

సిబ్బందిని నియమించకపోవడం విచారకరం



నిధులు పుష్కలంగా ఉన్నా సిబ్బందిని నియమించకపోవడం సరికాదు. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తున్న ప్రభుత్వం గ్రంథాలయ సిబ్బందిని నియమించకపోవడం విచారకరం. ఇప్పటికైనా సిబ్బందిని నియమించి గ్రంథాలయాలను పూర్వస్థితికి తీసుకురావాలి. - బస్వరాజ్, పాపిరెడ్డి కాలనీ

ఏడేళ్లయినా పనులు పూర్తి చేయలేరా?

- రోడ్డు నిర్మాణంలో జాప్యంపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్ బంధంకొమ్ము కనెక్టివ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు శ్రీదేవి థియేటర్ రోడ్డుకు 7 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారని, అయితే నేటికీ పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 7సంవత్సరాల కాలం పట్టిందంటే పాలకుల తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకూ పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. త్వరలో ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావులతో కలిసి రోడ్డును పరిశీలించాలని కోరనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రవీంద్రరావు, రాఘవేంద్రరావు, నాగుల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రాధాకృష్ణ, వంశీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు


ఉత్పత్తులను పరిశీలిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శన

బంజారాహిల్స్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): వేడి తగ్గింది. వర్షాలు పడుతున్నాయి. మరో వైపు శుభకార్యాలు, వివాహాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో వాతావరణాన్ని తట్టుకుంటూ కాస్త ఫ్యాషనబుల్‌గా ఉండే ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు మొగ్గు చూపుతుంటారు. ఈ నేపథ్యంలో శ్రీనగర్‌కాలనీ సత్యసాయినిగమాగమంలో న్యూ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శన మొదలైంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేసంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశ ఉచితమని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన జూన్ 22 వరకు కొనసాగుతుందని నిర్వాహకుడు మానస ఆచార్య తెలిపారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి

హైదర్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ వీజేఆర్‌నగర్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని శనివారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కాలనీ వాసులు ర్యాలీలో పాల్గొని మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రవిభాస్కర్, వాసు, దుర్గేష్, సురేష్, సుధాకర్, నారాయణ, నాగన్నగౌడ్, చంద్రయ్య, గోపాల్, లక్ష్మణ్, బలరాం, శివప్రవీణ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


రోడ్డుపై నిలిచిన నీరు

రోడ్డుపై నిలుస్తున్న నీటితో ఇబ్బందులు

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్‌లోని శివాజీనగర్ ఆంజనేయస్వామి దేవాలయం వెనుక రోడ్డులో నీరు నిల్వ ఉంటుంది. డ్రైనేజీ లీకేజీతోపాటు కొద్దిపాటి వర్షం కురిసినా అవుట్‌లెట్ సరిగా లేకపోవడంతో రోడ్డుపై నీరు చేరుతోంది. దీంతో ఈగలు, దోమలకు స్థావరంగా మారింది. ఓ వైపు దేవాలయం, మరోవైపు అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల ఉన్నాయి. నీటి నిల్వతో దుర్వాసన వస్తుందని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళల అభివృద్ధికి కేంద్రం కృషి

- కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్రం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ సూచించారు. మూసాపేటలోని పంచశీల పాఠశాల వద్ద గల కుట్టుమిషన్ సెంటర్‌లో ట్రైనింగ్ తీసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను కార్పొరేటర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని మోదీ సూచించినట్లుగా యువత ఏదో ఒక రంగంలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. యూత్‌ఫర్ సేవా హైదరాబాద్ వారు కొన్ని నెలలుగా ఒంటరి మహిళలు, గృహిణులకు ఉచితంగానే కుట్టుమిషన్ నేర్పిస్తున్నారని, నేటికి 300 మందికి ట్రైనింగ్ అందించారని గుర్తు చేశారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు స్వయం కృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిగౌడ్, మైనారిటీ మోర్చా అబ్బాస్, ఓబీసీ మోర్చా శ్రీనివాస్‌గౌడ్, యూత్‌ఫర్ సేవా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను అందజేస్తున్న కార్పొరేటర్ మహేందర్



రమేశ్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన తదితరులు

కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బండి రమేశ్‌ను శనివారం రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ శనివారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్పీ జితేందర్, కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, కార్యవర్గ సభ్యులు శాలిని, బొట్టు శ్రీను, అంబిక తదితరులు పాల్గొన్నారు.

నాలా పనుల పరిశీలన

అల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో జరుగుతున్న నాలా నిర్మాణపనులను కార్పొరేటర్ సబీహా బేగం శనివారం పరిశీలించారు. వర్షాకాలంలో వరద నీటి కారణంగా రామారావునగర్ వాసులు, లోతట్టు ప్రాంతాల వారు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య, రాంరెడ్డి, నర్సింహ, ఆవుల సంజీవ్, వెంకటరమణ, సాంబశివ, రఘుపతి, కరుణాకర్, ముఖ్తర్, యదగిరి, కృష్ణ ఆంజనేయులు, భారతి, ఎల్లమ్మ, స్వరూప పాల్గొన్నారు.


నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

గంజాయి విక్రేత అరెస్ట్

హైదర్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న యువకుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన లోకేశ్ బోరబండలో నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఎక్కువగా డబ్బు సంపాదించేంచాలనే అత్యాశతో గంజాయి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. అందుకు మహారాష్ట్రలోని పర్బాని ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. శుక్రవారం రాత్రి హైదర్‌నగర్ రెయిన్ బో ఆస్పత్రి సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. నమ్మదగిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీ ఎస్ఐ రూప, తన సిబ్బందితో కలిసి గంజాయి విక్రయిస్తున్న లోకేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు లోకేశ్‌ను రిమాండ్‌కు తరలించారు.


యోగా డే వేడుకలు జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాధవరం కాంతారావు

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం: కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా సాధన దోహదపడుతుందని స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపకుడు మాధవరం కాంతారావు అన్నారు. ఈ నెల 21న కూకట్‌పల్లి ఎస్‌కేఎస్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ యోగా డే వేడుకల ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. యోగాకు వచ్చే వారితో పాటు ఆరోగ్య నిపుణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అభియాన్ సభ్యులకు సూచించారు. అంతకు ముందు నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివుడు, శ్రీకర్‌రావు, పద్మయ్య, పవన్, వినోద్ గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ దుకాణం వద్ద నిలుచున్న ప్రజలు

రేషన్ బియ్యం కోసం పడిగాపులు

కుత్బుల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రతీ కార్డుదారుడి వద్ద మూడు నెలలకు సంబంధించిన థంబ్ మూడు పర్యాయాలు తీసుకుంటుండడంతో ఎంతో సమయం పడుతోంది. దీని వల్ల ఒక్క షాపు వద్ద రోజుకు 25 నుంచి 30 మందికి మాత్రమే సరుకులను పంపిణీ చేస్తుండడంతో ప్రజలు గంటల తరబడి లైన్‌లలో ఎదురు చూడాల్సి వస్తోంది. సరుకుల పంపిణీలో ఆలస్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

18న ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు

జీడిమెట్ల, జూన్14 (ఆంధ్రజ్యోతి): ఈనెల18వతేదీ సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. గ్రాన్యుల్స్ ట్రస్ట్, ఏఐజీ ఆసుపత్రి సహకారంతో క్షత్రియ వనిత వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 20సంవత్సరాల పైబడిన మహిళలు ఈ పరీక్షలకు అర్హులని, ఆర్థికంగా వెనుకబడిన, పేద మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

జీడిమెట్ల, జూన్14 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక ధృడత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని బ్యాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్టులో ఏఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రాంతలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నేరాజు, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్ఆర్‌నాయక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టీటీకె శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు చారి, రమణ పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో చేరేందుకు అవకాశం

దుండిగల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశం కొరకు టీజీఎస్ఎస్ హకీంపేట్ ఆదేశాలతో మండల, జిల్లా, రాష్ట్రస్థాయి హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్‌లలో ప్రవేశాలున్నట్లు కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జెమినికుమారి ఓ ప్రకటనలో తెలిపారు. 4వ తరగతితో ప్రవేశం కొరకు 8 నుంచి 9 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థినీ విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారై ఉండాలి. విద్యార్థులు వయసు, విద్యార్హత, చదువుతున్న పాఠశాల జారీ పత్రం, పుట్టినతేదీ ధృవీకరణ పత్రం, గ్రామ, మున్సిపల్, తహసీల్దార్ జారీ చేసిన ధ్రువపత్రం 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టు జిరాక్సు, ఇటీవల దిగిన 5 పాస్ పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్సులను వెంట తీసుకురావాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయిలో, అక్కడ ఎంపికైన వారికి జూలై 3,4వ తేదీలలో రాష్ట్ర స్థాయి ఎంపికకు జిల్లా స్థాయిలో ఎంపికైన వారు హాజరు కావాల్సి ఉంటుంది. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు బాల, బాలికల పోటీలు నిర్వహించబడుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7660919518 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

14వ అంతస్తు పైనుంచి పడి వ్యక్తి మృతి

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి 14వ అంతస్తు నుంచి జారిపడి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగండ్ల అపర్ణ జిరిత్‌లో నివసించే మరనాని జోగారావు(67) 14వ అంతస్తులో బాల్కనీలో దుమ్ము దులుపుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లక్ష్మీనరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో శనివారం సంకటహరచతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో భాగంగా పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం తదితర కార్యక్రమాల అనంతరం లక్ష్మీగణపతి స్వామికి సిద్ధి,బుద్ధి సమేతంగా కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

ఇరుకు రోడ్డుతో ఇక్కట్లు



శివాలయనగర్‌కు వెళ్లే ఇరుకైన రోడ్డు

షాపూర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శివాలయనగర్‌కు వెళ్లే రోడ్డుతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సూరారం డివిజన్ రాజీవ్ గాంధీనగర్, శివాలయనగర్ ప్రధాన రహదారి ఇరువైపులా కుంచించుకు పోవడంతో ఈ రోడ్డుపై రాకపోకలు నరకయాతనంగా మారాయి. రోడ్డుకు ఒక వైపు శ్మశానవాటిక కాంపౌండ్‌వాల్, మరోపక్క భవన నిర్మాణాలతో ఇరుకుగా మారింది. ఇరువైపులా నిర్మాణాలు ఉండడంతో రోడ్డును విస్తరించేందుకు వీలులేకుండా పోయింది. రద్దీగా ఉండే రోడ్డులో ఎదురెదురుగా వాహనాలు వస్తే మరోవాహనం వెళ్లిన తరువాతే రెండోవాహనం వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

పేట్‌బషీరాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఒరిగిన విద్యుత్ స్తంభంతో ముప్పు పొంచి ఉందని స్థానికులు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు మాత్రం పట్టించుకోవడం లేదు. జీడిమెట్ల డివిజన్‌లోని బస్తీ దవాఖాన సమీపంలో గల విద్యుత్ స్తంభం ఇళ్లపై పడిపోవడానికి సిద్ధంగా ఉందని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ నెలలో సబ్ స్టేషన్ పరిధిలో ఎక్కడో ఒక చోట విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డుగా వస్తున్నాయని, తొలగిస్తున్న సమయంలో ఒరిగిన స్తంభాలు బస్తీల్లో కనిపించినా ఎందుకు మార్చడం లేదని అధికారుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

అరకొర వసతులు.. రోగుల అవస్థలు!

- షాపూర్‌నగర్ పీహెచ్‌సీలో బెడ్‌లు, సిబ్బంది కొరత
- నూతన భవనం నిర్మించాలని వినతులు

షాపూర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరకొర వసతులతో రోగులు అవస్థలు పడుతున్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులు, వారిబంధువులకు నిలువ నీడలేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాదిమంది రోగులు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తారు. వీరందరికి సరిపడా వసతులు, సకాలంలో వైద్యసేవలు అందించే సిబ్బందిలేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ఆస్పత్రి కోసం కేటాయించిన స్థలం

ఆసుపత్రి విస్తరణ జరిగేనా?

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అన్ని ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచడంతో పాటు ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు సరైన సౌకర్యాలు కల్పించేందుకు ఆసుపత్రుల విస్తరణ జరగాల్సి ఉంది. పెరిగిన రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిని విస్తరించాలని గతంలో ప్రతిపాదనలున్నా ఏళ్లు గడిచినా ఆసుపత్రి పక్కనే ఉన్న వెయ్యిగజాల ప్రభుత్వ స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించేందుకు 2007లో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. అయినా ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు ప్రారంభించాలని ప్రతీరోజు ఆసుపత్రికి సుమారు 150 నుంచి 200వరకు రోగులు వివిధ రోగాలు, టెస్ట్‌ల కొరకు ఆసుపత్రికి వస్తారు. ఇక్కడ వైద్యఅధికారిణి ఒక్కరే ఉండడం, సిబ్బంది కొరత కారణంగా సకాలంలో వైద్యసేవలు అందించలేక పోతున్నారు. ఇంతమంది రోగులకు సరైన వసతి లేక ఉన్న ఒక్క భవనం రోగులతో కిక్కిరిసి పోతుంది. మందులు కూడా బయటకే రాస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. పెరిగిన జనాభాతో ఈ డిస్పెన్సరీలో నెలకు 450 నుంచి 460 వరకు డెలివరీ కేసులు నమోదవుతున్నాయని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఇన్‌పేషంట్‌లకు కేవలం 10 బెడ్‌లు మాత్రమే ఉన్నాయని, వీటిలో కొన్ని శిథిలావస్థకు చేరుకోగా మిగిలినవి పేషంట్‌లకు ఏమాత్రం సరిపోవడం లేదని చెబుతురు.

అరకొరగా ఆసుపత్రులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా పీహెచ్‌సీ కేంద్రాలను పెంచాల్సి ఉంది. నియోజకవర్గంలో షాపూర్‌నగర్, దుండిగల్, కుత్బుల్లాపూర్‌లో పీహెచ్‌సీయూలు ఉండగా వీటికి అనుబంధంగా సబ్‌సెంటర్స్ గాజులరామారం, జీడిమెట్ల, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం, కొంపల్లి తదితర ప్రాంతాల్లో కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు ఆరోగ్యకేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, అధునాతన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

భవనం సరిపోవడం లేదు



ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రస్తుతం ఉన్న భవనం ఏమాత్రం సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. గతంలో కొత్తభవన నిర్మాణానికి ఉత్తర్వులు జారీచేసినా నిర్మాణంలో తాత్సారం జరుగుతోంది. సిబ్బంది కొరత, నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు అధునాతన వసతిని కల్పించాలి. కోవిడ్ విస్తరిస్తున్న నేపథ్యంలో టెస్ట్‌లు, బూస్టర్‌డోస్‌లు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నాం. ఇప్పటికే ఆసుపత్రిలో అన్ని వసతులున్నా రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందిని నియమించాలి.

- డాక్టర్ నవనీత, పీహెచ్‌సీయూ, షాపూర్‌నగర్

ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్

నిజాంపేట్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్‌లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. గండిమైసమ్మ, బాచుపల్లి ప్రధాన రహదారిలో రెడ్డీస్ ఫ్యాక్టరీ వద్ద సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలని, అదే విధంగా కాలనీలో మౌలికవసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు వేయించడంతో పాటు పార్కులను అభివృద్ధి చేయించాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా వెలుస్తున్న కొత్త కాలనీల్లో వసతులు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కాకతీయనగర్ కాలనీలో పూర్తిస్థాయి వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మున్సిపల్ మేనేజర్ పవన్‌కుమార్, డీఈ వసంత, మేనేజర్ జయరాజ్, శానిటేషన్ ఇన్‌చార్జ్ సుకృతారెడ్డి, విద్యుత్ ఏఈ శశిధర్, మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ మాధవి, బాలాజీనాయక్, సుజాత, దేవి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి, జ్యోతి, సతీష్, బీఆర్ఎస్ నాయకులు సాంబశివారెడ్డి, స్వామి లతో పాటు డివిజన్ స్థాయి కార్యకర్తలు ఉన్నారు.



కాకతీయ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్‌కు చెందిన పలు కాలనీలు, బస్తీల ప్రజలు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతి పత్రాలను పరిశీలించి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని నిర్వహించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కనుమన్న కుంట సుందరీకరణ ఎప్పుడు?



గాజులరామారంలో మురికి కూపంగా మారిన కనుమన్న కుంట

గాజులరామారం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చెరువులు, కుంటల సుందరీకరణ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, చెరువులను అభివృద్ధి పరుస్తున్నా.. స్థానిక నాయకులు మాత్రం కనుమన్న కుంట అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడంలేదు. గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం గ్రామంలో ఉన్న కనుమన్న కుంట అభివృద్ధికి నోచుకోలేదు. సర్వే నెంబరు 218లో రెండు ఎకరాల 9 గుంటలున్న ఈ కుంట చుట్టు పక్కల కొంత భాగం ఆక్రమణకు గురైంది. ఉన్న కుంటను కూడా అధికారులు పట్టించుకోక పోవడంతో చుట్టు పక్క బస్తీల ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తీసుకువచ్చి కుంటలో పడవేస్తున్నారు. దీనికి తోడు ఆదర్శనగర్ నుంచి మురుగు నీరు కూడా ఈ కుంటలో కలుస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో ఈ కుంట ఎక్కడ చూసినా చెత్తా, చెదారంతో దర్శనమిస్తోంది. చెరువు నీరు మురికికూపంగా మారడంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది ఇళ్లల్లో చేరుతున్నాయని దీంతో మలేరియా, టైఫాయిడ్ వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం చుట్టు పక్క ప్రాంతాల చెరువులు, కుంటలను అభివృద్ధి చేస్తూ ఈ కుంటను మాత్రం పట్టించుకోవడంలేదు.



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు



లోక్ అదాలత్‌కు హాజరైన జడ్జిలు, న్యాయవాదులు

లోక్ అదాలత్‌లో 6023 కేసులు పరిష్కారం

- జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌అదాలత్‌లో 6,023 కేసులు పరిష్కారమైనట్టు జిల్లా మూడో అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కూకట్‌పల్లి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీయే రాజామార్గమని, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని చెప్పారు.మేడ్చల్‌లో 2,302, రంగారెడ్డిలో 3,721 మొత్తం 6023 కేసులకు పరిష్కారం చూపామని చెప్పారు. కక్షిదారులకు తక్షణమే పరిష్కారం కోసం చొరవ చూపిన అడ్వకేట్స్ పోలీసులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తులు జయరాంరెడ్డి, సంధ్యారాణి, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు పత్రీక్ సిహాగ్, పృథ్వీ రాజ్, శాలిని, గిరిజ, ప్రియాంక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద కార్పొరేషన్.. అన్నీ సమస్యలే!

నిజాంపేట్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ లీకేజీలు, తాగు నీటి లీకేజీలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అరికడుతున్నారు. కానీ పెరిగిన కాలనీలు, పెరిగిన జనాభా తీవ్రత వలన నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఏదో ఒక మూల డ్రైనేజీ లీకేజీలు, తాగు నీటి లీకేజీలు వంటి సమస్య లు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ నుంచి బాచుపల్లికి వెళ్లే రోడ్డులో డ్రైనేజీ పొంగుతూనే ఉంది. ఇదే తరహాలో నిజాంపేట్ మెయిన్‌రోడ్డులో లీకేజీయైన మంజీరా వాల్‌కు మరమ్మతులు చేశారు. వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా ఇక్కడ మాత్రం భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అతి పెద్ద కార్పొరేషన్‌గా పేరొందిన నిజాంపేట్ ప్రాంతంలో ఈ సమస్యలు నిత్యం ప్రజలకు దర్శనమిస్తూనే ఉన్నాయి. ఒక పక్క పనులను అరికడుతున్నా, మరొక చోట ఇలాంటివి పునరావృతమవుతున్నాయి. నిజాంపేట్, బాచుపల్లిలో ఇలాంటి సమస్యలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



రాజీవ్‌గాంధీనగర్ నుంచి బాచుపల్లికి వెళ్లే రోడ్డులో పొంగుతున్న డ్రైనేజీ



బాచుపల్లి మెయిన్ రోడ్డులో మంజీర పైప్‌లను రిపేర్ చేసి ఏర్పాటు చేసిన భారీ కేడ్లు

గంజాయి విక్రేత అరెస్ట్

హైదర్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న యువకుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన లోకేశ్ బోరబండలో నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఎక్కువగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో గంజాయి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. అందుకు మహారాష్ట్రలోని పర్భాని ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. శుక్రవారం రాత్రి హైదర్‌నగర్ రెయిన్ బో ఆస్పత్రి సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. నమ్మదగిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీ ఎస్ఐ రూప, తన సిబ్బందితో కలిసి గంజాయి విక్రయిస్తున్న లోకేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 1,100 గ్రాముల ఎండు గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు లోకేశ్‌ను రిమాండ్‌కు తరలించారు.

రోడ్డుపైనే బోరుబావి తవ్వకం!



రోడ్డుపై తవ్విస్తున్న బోరుబావి

కుత్బుల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్ నుంచి వాజ్‌పేయినగర్‌కు వెళ్లే రోడ్డుపై ఓ భారీ భవన యజమాని సెట్ బ్యాక్ లేకుండా ఇంటిని నిర్మించుకున్నాడు. ప్రస్తుతం అందులో ఉంటున్న వారి కోసం రోడ్డుపైనే బోరుబావిని తవ్వించాడు. స్థానికులడిగితే తనకు రాజకీయ నాయకులు తెలుసని చెబుతున్నట్లు సమాచారం. సొంత స్థలంలో బోరు వేయాలంటేనే అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేసే అధికారులు ఇప్పుడు ఎందుకు మిన్నకుండి పోయారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






మ్యాన్‌హోల్ నుంచి లీకేజీ, రోడ్డుపై పారుతున్న మురుగునీరు

పద్మానగర్‌లో మురుగు కంపు

కుత్బుల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి పద్మానగర్ ఫేజ్-2లో కొన్ని రోజులుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రింగురోడ్డుకు తూర్పు వైపు గల రోడ్డులో ఓ మ్యాన్‌హోల్ నుంచి మురుగు లీకవుతూ పశ్చిమ వైపున గల అరకిలో మీటర్ దూరంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వరకు మురుగు పారుతోంది. ప్రతీ రోజు లీకవుతుండడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు చెబుతున్నారు. లీకేజీలు అయిన ప్రతీసారి ఏదో తూతూ మంత్రంగా శుభ్రం చేసి వెళుతున్నారని, నాలుగైదు రోజులుగా మళ్లీ లీకేజీలు అవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హెచ్ఏఎల్ కాలనీ కమాన్ సమీపంలో వృథాగా పోతున్న తాగునీరు

వారం రోజులుగా వృథానే?

షాపూర్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జలమండలి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా లీకేజీలతో తాగునీరంతా వృథాగా పోతోంది. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీ కమాన్ సమీపంలో సీఎంఆర్ స్కూల్ వెనుకవైపు ప్రధాన రహదారిలో మ్యాన్‌హోల్ వద్ద లీకేజీ కారణంగా పైపు లీకేజీ అయి రోడ్డువెంట వృథాగా పోతుంది. వారం రోజులుగా నీరు వృథాగా పోతోందని సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే స్పందించి మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

పొంగుతున్న డ్రైనేజీ

జీడిమెట్ల డివిజన్‌లో మురుగునీరు పొంగి రహదారిపై పారుతోంది. డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ కమాన్ వద్ద డ్రైనేజీ పొంగి రహదారిపై మురిగి కుంటగా కనిపిస్తోంది. దీంతో వచ్చి పోయే వాహనాలతో పాదచారులపై మురుగునీరు పడుతోంది. దీంతో పొంగుతున్న మురుగునీటిని కట్టడి చేయాలని స్థానికులు, పాదచారులు అధికారులను కోరుతున్నారు.

- పేట్ బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)

